


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 22 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


పోలీసుల సేవలు అజరామరం..

# స్ఫూర్తిదాయకం

**జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి సత్యకుమారి**

**ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి సత్యకుమారి కొనియాడారు. ప్రజల ధన,మాన, ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ ..మిగతా 2పేజీలో

# సూర్యనారాయణ రెడ్డికి పిలుపు!



## బద్వేల్‌పై అమీ.. తుమీ..

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

బద్వేల్ టీడీపీ ఇంఛార్జి నియామక వ్యవహారం హాట్‌హాట్‌గా మారింది. ఇంఛార్జిగా ఎవరిని నియమిస్తారనే దానిపై జిల్లా టీడీపీలో జోరుగా చర్చ సాగుతోంది. అధిష్టానం పిలుపుతో ఇప్పటికే విజయవాడలో మకాం వేసిన డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంట్రాక్టర్ల లాభీని రంగంలోకి దింపారు. అధినేత, సీఎం చంద్రబాబుకు సన్నిహితంగా ఉండే చిత్తూరు జిల్లా నేతల ద్వారా పావులు కదుపుతున్నారు. మరోవైపు బద్వేల్ సమన్వయకర్తగా కొనసాగుతున్న రితేష్‌రెడ్డి నియోజక వర్గ నాయకత్వ పగ్గాలు చేజారిపోకుండా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్‌పై ఒత్తిడి తెచ్చేందుకు కొంత మంది జిల్లా నేతలు ఆయనకు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సమీప బంధువు, ఓ సీనియర్ మంత్రి కూడా రితేష్‌కు అనుకూలంగా అధిష్టానంతో చర్చించేందుకు యత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇలా.. ఇరువురు నేతలు నియోజక వర్గ ఇంఛార్జి పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.



గత 25 ఏళ్ళుగా అనుకూల ఫలితాల రాని బద్వేల్ నియోజక వర్గంపై టీడీపీ అధిష్టానం సీరియస్‌గానే ఫోకస్ చేసింది. నియోజక వర్గ నాయకత్వాన్ని మార్చాలని భావిస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలిచ్చింది. అయితే, ఇప్పటి వరకు పార్టీని కాపాడుకుంటూ వచ్చిన బిజివేముల వీరారెడ్డి కుటుంబం నుంచి పార్టీ పగ్గాలు లాక్కున్నట్లుగా కాకుండా మిగతా 2పేజీలో

- బద్వేల్ ఇంఛార్జి వ్యవహారంపై చర్చించేందుకు డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి పిలుపు
- నాలుగు రోజులుగా విజయవాడలో మకాం..
- ఇంఛార్జి పదవికోసం తీవ్రంగా ప్రయత్నం
- చైర్మన్‌కు మద్దతుగా రంగంలోకి చిత్తూరు టీడీపీ నేతలు
- పావులుకదుపుతున్న కాంట్రాక్టర్ల లాబీ..
- మరోవైపు పగ్గాలు చేజారిపోకుండా రితేష్ యత్నం
- లోకేష్ సన్నిహిత నేతలతో చర్చలు
- వారి ద్వారా పావులు కదుపుతున్న రితేష్

పడకేసిన..

# పారిశుద్ధ్యం..



6లో

ముసురు

# వాన



**మరో రెండు రోజులు ఇదే పరిస్థితి**

**ఇబ్బందులుపడుతున్న ప్రజలు.. రైతులు**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్**

బంగాళఖాతంలో నెలకొన్న అల్పపీడన ద్రోణి కారణంగా వైఎస్సార్ కడప జిల్లాలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ముసురుపట్టి వర్షం కురుస్తోంది. రోడ్లు.. పొలాలు జలమయమయ్యాయి. చిత్తడిగా మారాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్పపీడనద్రోణి కారణంగా జిల్లాలో వర్షం కురుస్తోంది. మంగళవారం తెల్లవారు జామునుంచి జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షం పడింది. మరో 48 గంటలు కూడా వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. నల్లని మబ్బులతో మేఘావృతమై వర్షం కురుస్తోంది. సోమవారం రాత్రి నుంచి అక్కడక్కడ వర్షం పడినట్లు తెలుస్తోంది. .. మిగతా 2పేజీలో

మొక్కజొన్న పంట

# వర్షార్పణం

**చేతికి అందక ముందే వర్షానికి మొలకెత్తిన పంట**

**ఆవేదనలో కలసపాడు మండల రైతులు**

కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో మొక్క జొన్న పంటసాగుచేసిన రైతులు, ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి మొక్క జొన్న పంట సాగుచేసిన రైతులకు ఇటీవల కురిసిన వర్షానికి తడిచి పోయిన మొక్క జొన్న కంకులు తడిసి విత్తనాలు మొలకెత్తడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని మండల రైతులు అవేదనవ్యక్తం చేశారు. మండలంలోని రైతులతోపాటు తెల్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల మొక్కజొన్న పంటకు గతవారం రోజులుగా వర్షందెబ్బకు కంకులు, విత్తనాలు తడిసి ముద్దయి పోయిందని .. మిగతా 2పేజీలో



# ముసురు వాన

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఉదయం వరకు జిల్లా మొత్తం 147.8 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఒంటిమిట్టలో 13.8 మి.మీటర్లు కురిసింది. ముగిసిన ఖరీఫ్ సీజన్, ప్రారంభమైన రబీ సీజన్లకు సంబంధించి ఈనెల 21 నాటికి జిల్లాలో 503.3 మి.మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా అందులో 467.3 మి.మీటర్ల వర్షపాతం కురిసినట్లు తెలుస్తోంది. అయితే ఇంకా 7.2 శాతం వర్షపాతం లోటు ఉంది. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు మండలాల వారిగా పరిశీలిస్తే.. దువ్వూరు 2.6, మైదుకూరు 2.4, బ్రహ్మంగారిమట్టం 10.2, శ్రీ అవధూత కాశినాయన 5.6, కలసపాడు 1.4, పోరుమామిళ్ల 3.4, బద్వేల్ 5.6, గోపవరం 9.0, ఖాజీపేట 6.4, ముద్దనూరు 3.8, సింహాద్రిపురం 2.6, పులివెందుల 3.0, వేముల 2.2, తొండూరు 4.6, వీరపునాయునిపల్లె 6.4, యర్రగుంట్ల 7.4 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అదేవిధంగా కమలాపురం 2.8, వల్లూరు 2.8, చెన్నూరు 7.4, అట్లూరు 12.6, ఒంటిమిట్ట 13.8, సిద్దవటం 6.8, కడప 1.2, చింతకొమ్మదిన్నె 7.8, పెండ్లిమర్రి 3.2, వేంపల్లి 1.8, చక్రాయపేట 10.2 మి.మీటర్లు కలిపి జిల్లా మొత్తం 147.8 మి.మీటర్ల వర్షం కురిసింది.

## మొక్క జొన్న పంట వర్షార్పణం

(మొదటి పేజీ తరువాయి)



వర్షం బేదడతో రైతులు అవేదన,వ్యక్తం చేస్తున్నారు. తెల్లపాడుగ్రామ రైతులు, ఎన్.రమణయ్య, తప్పెట నాగయ్య,బాలయ్య, నరసయ్య, ఓబయ్య, రామచంద్రయ్య, రమాదేవి, దాసి,ప్రసాదు,మరి కొందరు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైనా సంబంధిత అధికారులు వెంటనే ప్రత్యేక దృష్టి నిలిపి పేద బడుగు వర్గాల రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

## స్వచ్ఛతతోనే పరిశుభ్రత సాధ్యం

### ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్వచ్ఛతతోనే పరిశుభ్రత సాధ్యమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ 11,13,14,15 విభాగాల ఆధ్వర్యంలో తాళ్లపల్లి, కుమ్మరాంపల్లి, కొండ్లవాళ్లపల్లి, కుమారకాల్వ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విద్యా వాలంటీర్లు చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ శిబిరాలు ఏడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ డా.జె.దీప్తి వెల్లడించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ఆరోగ్యంగా ఉండాలంటే వీటిని పాటించాలని సూచించారు.

## మంగతాయి జూదర్లు అరెస్ట్

### రూ.15,200 నగదు స్వాధీనం చేసుకున్న పోలీస్‌లు

వల్లూరు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పోలీసులు మంగళ వారం ఉదయం మండల పరిధిలోని తోలగంగనపల్లి గ్రామ చివర తనిఖీలు నిర్వహించారు, ఈ దర్యాప్తులో మంగతాయా ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి రూ 15,200 నగదు స్వాధీనం చేసుకున్నారు, ఈ మేరకు కేసు నమోదు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా గ్యాంబ్లింగ్, జూదం, మంగతాయి వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# సూర్యనారాయణ రెడ్డికి పిలుపు!

(మొదటి పేజీ తరువాయి)

నియోజక వర్గ కార్యకర్తల, నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించింది. అందులో భాగంగా నియోజక వర్గానికే చెందిన కడప డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని తెరపైకి తెచ్చింది. అదేవిధంగా ప్రస్తుతం నియోజక వర్గ సమన్వయకర్తగా కొనసాగుతున్న వీరారెడ్డి మనవడు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్‌రెడ్డిని ఎంపిక చేసి అభిప్రాయ సేకరణ చేపట్టాలని టీడీపీ అధిష్టానం సంకల్పించింది. గత వారం ఇరువురి పేర్లతో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సర్వే చేపట్టింది. నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులకు ఈ కాల్స్ వచ్చాయి. ఈ సర్వే నివేదిక కూడా ఇప్పటికే అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఒక్కసారిగా నియోజక వర్గంలో చర్చ మొదలైంది. సమన్వకర్తగా ఉన్న రితేష్‌కు ప్రమోషన్ ఇచ్చి ఇంఛార్జిగా నియమిస్తారా? లేదా మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అవకాశం ఇస్తారా? తెలియటం లేదు. జిల్లా పొలిటికల్ సర్కిల్స్‌లోనూ బద్వేల్ వ్యవహారమే హాట్ న్యూస్. కాగా, టీడీపీ అధిష్టానం పెద్దల పిలుపుతో డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి విజయవాడకు వెళ్ళినట్లు తెలుస్తోంది. నాలుగు రోజులుగా ఆయన అక్కడే తిష్ట వేశారు. అయితే అధినేతను కలిసే అవకాశం ఇంకా రానట్లు సమాచారం. కాగా.. అనూహ్యంగా అందివస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సూర్యనారాయణ రెడ్డి రెండు చేతులా ప్రయత్నిస్తున్నారు. ఇంఛార్జి పదవిని ఎలాగైనా సాధించాలన్న పట్టుదలతో తన పరిచయాలకు పదును పెడుతున్నారు. ఇప్పటికే ఆయనకు మద్దతుగా చిత్తూరు జిల్లాకు చెందిన ఒక కీలక నేత రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఆయన ద్వారా అధినేత బాబు వద్ద తన పేరును ప్రతిపాదించాలని ఒత్తిడి తెస్తున్నారు. కాంట్రాక్టర్ల లాబీని కూడా సమర్థవంతంగా ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. ఒక మహిళా మంత్రి ఇప్పటికే సూర్యనారాయణ రెడ్డికి అనుకూలంగా అధిష్టానం వద్ద పావులు కదుపుతోంది. జిల్లాకు చెందిన ఇరువురు కీలక నేతలు న్యూట్రల్‌గా వ్యవహరిస్తూ ఒక్కసారి కొత్తవారికి అవకాశం ఇచ్చే బాగుంటుందన్న అభిప్రాయాన్ని టీడీపీ ముఖ్యనేతల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. ఇలా సూర్యనారాయణరెడ్డి నాలుగు రోజులుగా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు ఆయన సన్నిహితుల సమాచారం.

**లోకేష్‌తో సన్నిహితం కాపాడుతుందా?..**

మరోవైపు నియోజక వర్గ సమన్వయకర్తగా కొనసాగుతున్న రితేష్‌రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనను మార్చరనే అభిప్రాయాన్ని ఆయన సన్నిహితులు చెబుతున్న మాట. కానీ నియోజక వర్గ నాయకత్వం చేజారిపోకుండా రితేష్ కూడా తన ప్రయత్నాలు మొదలు పెట్టారు. లోకేష్‌తో సన్నిహితంగా ఉండే జిల్లాకు చెందిన ఇరువురు కీలక నేతలు రితేష్‌కు మద్దతుగా నిలిచారు. ఆస్ట్రేలియ పర్యటన ముగించుకుని లోకేష్ విజయవాడ రాగానే కలిసి పరిస్థితి వివరించాలని భావిస్తున్నారు. రితేష్ సన్నిహిత బంధువు, సీనియర్ మంత్రి కూడా ఆయనకు మద్దతుగా రంగంలోకి దిగారు. అధిష్టానం పెద్దలతో చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. ఇటు రితేష్, అటు సూర్యనారాయణ రెడ్డిలు ఇంఛార్జి పదవికోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. మరోవైపు సుధీర్ఘకాలంగా పార్టీని కాపాడుకుంటూ విజయమ్మ, రితేష్‌లు తీవ్రంగా శ్రమించారని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పుడు ఇలా ఇంఛార్జిగా మరొకరికి అవకాశం ఇవ్వడంపై అధినేత దృష్టికి తీసుకుపోవాలని నియోజక వర్గంలోని వీరారెడ్డి అభిమానులు, కరుడుగట్టిన టీడీపీ అభిమానులు నిర్ణయించారు. ఐవీఆర్ఎస్ సర్వే తరువాత వీరు ప్రత్యేకంగా సమావేశమై చర్చించుకున్నట్లు సమాచారం. అదేస్థాయిలో సూర్యనారాయణ రెడ్డి అనుచరులు సోషల్ మీడియాలో వార్‌కు తెరలేపారు. రితేష్‌కు ఇంఛార్జి పదవి ఎందుకు అంటూ ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలకు దిగారు. ఏదిఏమైనప్పటికీ బద్వేల్ నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి వ్యవహారంపై జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చ సాగుతోంది.

# పోలీసుల సేవలు అజరామరం..స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)



మరువలేమన్నారు. మంగళవారం కడప నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పెరేడ్‌కు జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి, ఎస్.పి పుష్ప గుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి సత్యకుమారి మాట్లాడుతూ పోలీసు యూనిఫార్మ్‌కు సమాజంలో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు. దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్ళు వంటివని, కళ్ళు బాగున్నప్పుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. సైనికులు దేశ సరిహద్దుల్లో, పోలీసులు దేశంలోని అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకై విధి నిర్వహణ చేస్తూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారన్నారు. ఐ.టి.బి.పి, బి.ఎస్.ఎఫ్ దళాలు ఏర్పాటు చేయకముందు పోలీసులే సరిహద్దుల వద్ద భద్రతను పర్యవేక్షించే వారని, అనంతర కాలంలో ఐ.టి.బి.పి, బి.ఎస్.ఎఫ్ తదితర పారా మిలిటరీ బలగాలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, 1959, అక్టోబర్ 21న లడఖ్‌లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చి చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజలు సాధారణంగా ఆర్మీ, పారా మిలిటరీ లలో అంతిమ త్యాగం ఉంటుందని అనుకుంటారని, కానీ వాస్తవంగా పోలీసులే ఎక్కువ సంఖ్యలో అమ రులవుతారని పేర్కొన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ ఈ రోజు అమరవీరుల దినం రోజు స్మరించుకుంటున్నామన్నారు. ఎన్నో సంక్షోభ, ఇతరత్రా విపత్కర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొగలిగామన్నారు. పండుగల సమయాల్లో అందరు ఇళ్లలో ఉంటే పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని, నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా లోతుగా ఆలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఎస్.పి కోరారు. ఈ ఏడాది కాలంలో జిల్లాలో 10 మంది సిబ్బంది, ముగ్గురు హోమ్ గార్డులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారు అందించిన సేవలకు పోలీసు శాఖ ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విధినిర్వహణలో అమరులైన పోలీసు, హోమ్ గార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందచేశారు. వారి కుటుంబ యోగక్షేమాలను ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉంటామని, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలకు సంబంధించిన ఛాయా చిత్రాలతో కూడిన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, సామాగ్రి ప్రదర్శన 'ఓపెన్ హౌస్' ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి గ్రావెల్ అనుమతి కోసం తహసిల్దార్ భూమి పరిశీలన



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో బెంగళూరు విజయవాడ మధ్య నిర్మాణంలో ఉన్న గ్రీన్ హైవే జాతీయ రహదారి రోడ్డుకు సంబంధించి గ్రావెల్ కోసం ప్రభుత్వ భూమిని పరిశీలన చేసినట్లు తహసిల్దార్ శోభన్ బాబు తెలియజేశారు. మంగళవారం వై కోడూరు గ్రామ ప్రాంతంలో ఆయన సిబ్బందితో కలిసి గ్రావెల్‌కు సంబంధించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు విజయవాడ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గ్రావెల్ మట్టి కోసం ఆ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని అన్నారు. ఆ నివేదిక ప్రకారం గ్రావెల్ అనుమతి కోసం భూమిని పరిశీలించినట్లు ఆయన తెలియజేశారు.

# అమరవీరుల త్యాగం మరువలేనిది

**అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు**
**ట్రైనీ ఎస్.ఐ. జగదీశ్వరరెడ్డి – ఏ.ఎస్.ఐ. వెంకటసుబ్బయ్య**




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** విధినిర్వహణలో ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేమని దువ్వూరు ట్రైని ఎస్.ఐ. జగదీశ్వర్ రెడ్డి, ఏ.యస్.ఐ వెంకట సుబ్బయ్యలు కోనియాడారు. మంగళవారం దువ్వూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైని ఎస్.ఐ. జగదీశ్వరరెడ్డి, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయని విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమరవీరుల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల బద్రత, రక్షణలో పోలీస్ వ్యవస్థ కీలకం


**జనసేన నేత దాసరి రవిశంకర్**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రజల బధ్రత, రక్షణలో పోలిస్ వ్యవస్థ కీలకమని, వీరి సేవలు వెలకట్టలేనివని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ కొనియాడారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను రక్షించే క్రమంలో ప్రాణాలను సైతం అర్పించి, ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు జోహార్లు అని అన్నారు. దేశానికి సైనిక, పోలిస్ వ్యవస్థలు రెండు కళ్లు లాంటివని, అవి బాగున్నప్పుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. సైనికులు దేశ సరిహద్దుల్లో రక్షణ కల్పిస్తే, పోలిసులు అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకు కృషి చేస్తారన్నారు. అలాగే కడపలోని పెరేడ్ గ్రౌండ్ లో ఉన్న పోలిసు అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు.

# వైసీపీ ఎస్.ఈ.సి నంబర్‌గా ఎన్నిక కావడం హర్షణీయం

**సాయినాథ్ శర్మకు పలువురు మహిళల అభినందనలు**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** సాయినాథ్ శర్మకు శుభాకాంక్షలు తెలిపిన కమలాపురం మండలం వైసీపీ మహిళ అధ్యక్షురాలు సావిత్రమ్మ ఆధ్వర్యంలో మహిళలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మకు మహిళలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు సాయినాథ్ శర్మతో మాట్లాడుతూ వైసీపీ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు .అసెంబ్లీ ఎన్నికలకు ముందు చివరి సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిసి కూడా వైసిపి పార్టీలో చేరి వైసీపీ పార్టీలో చేరి పార్టీకి అండగా నిలబడడం ప్రశంసనీయమని పేర్కొన్నారు .ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ గారితో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుని పెట్టడానికి తన వంతు బాధ్యత చిత్తశుద్ధితో ో నిర్వర్తిస్తానన్నారు అలాగే కమలాపురం నియోజకవర్గంలో అలాగే కమలాపురం నియోజకవర్గంలో 2029లో వైసీపీ జెండా ఎగరవేయడానికి పూర్తి కృషి చేస్తానన్నారు పార్టీ ఇన్చార్జి తో పాటు తాను కూడా కార్యకర్తల కు అందుబాటులో ఉండి కార్యకర్తల కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.


# రాష్ట్రంలో వై. వి.యును ప్రథమ శ్రేణిలో నిలపాలన్నదే మా లక్ష్యం

**స్వయం సమృద్ధి దిశగా అడుగులు**
**న్యాక్ 2 ప్లస్ గ్రేడ్ ఉత్తమ ఎన్.ఐ.ఆర్.ఎఫ్. ర్యాంకు కోసం శ్రమిద్దాం – ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్**

**పెండ్లిమర్రి వై.వి.యు. మేజర్‌న్యూస్ :** సరికొత్త ప్రణాళికలతో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని దేశంలో మేటి యూనివర్సిటీగా, విద్యార్థులను అత్యున్నత మానవవనరుగా తయారు చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పత్రికా విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలోని తన చాంబర్లో ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ నాణ్యమైన బోధన, పరిశోధన, ఉద్యోగ నైపుణ్యాలు ప్రాధాన్యత అంశాలుగా తీసుకున్నామన్నారు. గతంలో తాను పనిచేసిన విశ్వవిద్యాలయం బెస్ట్ ప్రాక్టీసెస్ ఇక్కడ అమలు చేస్తామన్నారు. ఈ మూడేళ్లలో వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా తయారు కావడానికి వ్యూహాలు రచిస్తున్నామన్నారు. మా విశ్వవిద్యాలయంలో 98 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉన్నారని అంతర్జాతీయ స్థాయిలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌లు కలిగి ఉండటం, 1700 పరిశోధన పత్రాలు స్కోప్, వెబ్‌సైట్ వంటి ప్రామాణిక జర్నల్స్ లో పబ్లిష్ అవడం విశ్వవిద్యాలయ ప్రగతికి నిదర్శనమన్నారు. భవిష్యత్తులో వీరు నిర్వహించే క్రియాశీలక పాత్రతో విశ్వవిద్యాలయం నెంబర్‌వన్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్.ఐ.ఆర్.ఎఫ్) జాతీయ స్థాయిలో ఉన్నత విద్యాసంస్థలకు ఇచ్చే ర్యాంకింగ్లో వైవీయూ మొదటి వందలోపు, రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల్లో ఒకటి నుంచి 20 లోపు ర్యాంకుల్లో నిలిచేలా గట్టి ప్రయత్నం చేస్తామన్నారు. దూరవిద్యలో ఆన్లైన్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభించనున్నామని, కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి స్టాండింగ్ కౌన్సిల్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తో కలిసి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యత, ప్రమాణాలలో విద్యాలయాలను జాతీయ స్థాయి సంస్థలుగా తీర్చిదిద్దాలని లోని రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు నిష్ణాతులైన వీ.సీ..లను నియమించింది, ఆ నమ్మకాన్ని నిలిపేందుకు అందరం కృషి చేస్తున్నామని తెలిపారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎ.ఎన్.ఆర్.ఎఫ్) 7 స్పోక్ యూనివర్సిటీలలో వై.వీ.యూ నిలిచి రూ.10 కోట్ల రీసర్చ్ ప్రాజెక్టుల పొందడం గర్వకారణమన్నారు. అలానే ప్రధానమంత్రి ఉచ్చరత శిక్ష అభియాన్ ద్వారా మరో రూ. 20 కోట్ల నిధులు పొంది పనులను ప్రారంభించామన్నారు. విశ్వవిద్యాలయంలో ఆడిటోరియం నిర్మాణానికి, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వడానికి, ఫ్యాకల్టీని పరిశోధనలలో ప్రోత్సహించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మా మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సారధ్యంలో విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రంథాలయ సమయ వేళలను పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిని వివరించారు.ఐక్యు ఏసి డైరెక్టర్ డాక్టర్ ఎల్.సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ అనేక విద్యా సంస్థల్లో ప్రస్తుత వైస్ ఛాన్సలర్ పనిచేసిన దృష్ట్యా ఆయన అనుభవం విశ్వవిద్యాలయ ప్రగతికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డైలీ మానిటరింగ్ మెకానిజంను అభివృద్ధి చేస్తున్నారని, యుద్ధ ప్రాతిపదికన విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా సంబంధాల సంచాలకులు డా.పి. సరిత విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సమావేశంలో వై వి యూ అడిషనల్ పబ్లిక్ రిలేషన్ సెల్ ఆఫీసర్ డాక్టర్ కె శ్రీనివాసరావు డాక్టర్ టి.సురేష్‌బాబు పాల్గొన్నారు.



# వైభవంగా ధనలక్ష్మీ పూజ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో దీపావళి పండుగ సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వరి ఉత్సవ కమిటీ వారి ఆద్వర్యంలో ధనలక్ష్మీ పూజ వైభవంగా నిర్వహించారు. అమావస్య రోజున శ్రీ స్వామి వారికి భస్మార్చన, అభిషేఖములు నిర్వహించారు. ఉత్సవములో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. సహాయ కమీషనర్, కార్య నిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


# ప్రారంభమైన నామ ఎరుకలయ్య, కమలాక్షమ్మ ఆరాధనోత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నామ ఎరుకలయ్య (ఏకరసానంద స్వామి) మరియు నామా కమలాక్షమ్మ ఆరాధనోత్సవాలు ఆశ్రమ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజున నామా ఎరుకలయ్య ఆరాధన ఉత్సవముల సందర్భముగా నామా ఎరుకలయ్యకి ఉదయం అభిషేకము, మరియు గీతా పారాయణాలు ఆశ్రమము అర్చకులు వెల్లాల నాగలింగేశ్వర శర్మ, శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానము శైవాగమ పాఠశాల అధ్యాపకులు వెంకటేష్ శర్మ మరియు పాఠశాల విద్యార్థులు ద్వారా నిర్వహించారు. పూజ ఆనంతరము ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆశ్రమం ఆధ్వర్యంలో నడిచే శ్రీ కృష్ణ గీర్వాణ ఓరియంటల్ హైస్కూలు మరియు శ్రీ రామ కృష్ణ ఓరియంటల్ ఎలిమెంట్రీ స్కూలు హెడ్ మాస్టర్, వారి సిబ్బంది మరియు విధ్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నివేశస్థలాలు మంజూరు చేయాలి

**తహశీల్దార్‌కు వినతి పత్రం**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పెరుగుతున్న కుటుంబాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఇంటి నివేశస్థలాలను మంజూరు చేయాలని గోపాయ పల్లె గ్రామ ప్రజలు మంగళవారం తహశీల్దార్ జె మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఆ గ్రామానికి చెందిన ఎస్సి బీసీలు ఖాళీగా ఉన్న ఇంటి నివేసస్థలాల్లో పట్టాలు మంజూరు చేయాలని కోరారు.నివేశ స్థలాలతోపాటు పక్కా గృహాలు మంజూరు చేయించాలని తాహశీల్దార్‌కు విన్నవించారు.

# అంకెవాని పల్లి గ్రామంలో వైయస్సార్సీపి నుండి టిడిపిలోకి చేరికలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని అంకెవాని పల్లె గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి సుమారు 38 కుటుంబాలు చేరికలు పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రారెడ్డి, హెచ్,ఎల్, సి, చైర్మన్, మారెడ్డి, జోగిరెడ్డి,ఆధ్వర్యంలో లింగాల టిడిపి పార్టీ అధ్యక్షులు, యమ్మనూరి విశ్వనాథ్ రెడ్డి, మరియు లింగాల ఇన్చార్జి దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన వారు రాజా, బయన్న, నాగ శివ, రాములయ్య, మరి కొంత మందిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి, మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు చూసి టిడిపిలో చేరేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. అలాగే మునుముందు మరెన్నో పథకాలు పెట్టి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల సొసైటీ చైర్మన్ కర్ణ నవీన్ కుమార్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, చిన్న కుడాల సొసైటీ అధ్యక్షులు మాధవరెడ్డి, మరికొందరు నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరకె యూరియా అమ్మాలి

## వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం నిర్ణహించిన ధరలకే యూరియా అమ్మాలని మైదుకూరు వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి ఎరువుల దుకాణం డీలర్ లకు సూచించారు. ఈసందర్భంగా మంగళవారం పట్టణ పరిధిలో గల శ్రీ సాయిలక్ష్మి ఫర్టిలైజర్స్, సద్గురు సాయి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, శ్రీ శ్రీనివాస ట్రేడర్స్, లక్ష్మీ వెంకటేశ్వర షాపుల నందు గల ఎరువులకి సంబంధించిన రికార్డులను, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్ లను, సేల్ బిల్స్ ను మరియు యూరియా స్టాక్ నిలువలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏడిఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ 1. యూరియా ఎల్లప్పుడూ ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి ధరలకు మాత్రమే విక్రయించాలని. 2 యూరియా అమ్మకాలను ఇతర ఎరువులు లేదా ఇన్‌పుట్‌లతో లింక్ చేయరాదని. 3. ప్రతి రైతుకు ఎరువులు అమ్మిన వెంటనే రసీదు ఇవ్వాలని. 4. స్టాక్‌లు, కొనుగోలు అమ్మకాల రిజిస్టర్లు, రైతులకు ఇచ్చిన రసీదులు ఎల్లప్పుడూ నవీకరించబడి తనిఖీకి అందుబాటులో ఉంచాలని. ఈ- పోస్ యంత్రంలో ఉన్న స్టాక్ స్థితి భౌతిక స్టాక్ (గ్రౌండ్ బాలెన్స్) కు కచ్చితంగా సరిపోయే విధంగా ఉండాలని. 5. యూరియా మరియు ఇతర ఎరువుల అమ్మకాలలో బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయం, లేదా ఏవైనా అక్రమాలు జరిగితే ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (ఎఫ్ సి ఓ-1985) ప్రకారం కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే జిల్లాలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ మండల పరిషత్ పాఠశాల(ఉర్దూ )లో స్కూల్ హెల్త్ క్లినిక్ కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఇందిరా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఉర్దూ )లో మంగళవారం గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో స్కూల్ హెల్త్ క్లినిక్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంటి, చెవి, దంత, మరియు చర్మ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, మరియు సమతుల్య ఆహారపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ నుండి లెక్చరర్లు భవిత రాణి మరియు సువార్తమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఎం.సి. చైర్మన్ మెహ్రా బీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ ఖాన్, ఉపాధ్యాయులు ఎం.డి. రఫీ, నర్సింగ్ విద్యార్థినులు కళ ఎవంజలి, అక్సా, కరిమున్నిస తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఎక్స్ ప్రెస్ బస్సులన్నీ దువ్వూరులోకి అనుమతి ఇస్తాం

### - బస్సు షెల్టర్ ను పరిశీలించిన ఆర్టీసీ డిఎం మల్లు శ్రీలత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులన్నీ దువ్వూరు టౌన్ లోకి వస్తాయని డిపో మేనేజర్ మల్లు శ్రీలత తెలిపారు .మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ను పరిశీలించిన మైదుకూరు ఆర్టిసి డిపో మేనేజర్ మల్లు శ్రీలత. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ దువ్వూరులో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ బస్సు షెల్టర్లో అన్ని సౌకర్యాలు ప్రయాణికులకు కల్పించడం బాగున్నాయని ఆమె తెలిపారు. మైదుకూరు నుంచి కర్నూల్ వైపు, కర్నూలు నుంచి మైదుకూరువైపు వెళ్లే ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు అన్ని దువ్వూరులోకి వస్తాయని ఆమె ప్రయాణికులకు సూచించారు. ప్రయాణికులు షెల్టర్ వద్దనే ఉండాలని బస్ షెల్టర్ వద్దకే బస్సు వచ్చి ఆగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాపినేని రాంబాబు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు అమ్మి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆర్టీసీ సూపరిడెంట్ విజయమ్మ, ఆర్టిసి ఎడిసి లక్ష్మమయ్య, పాల్గొన్నారు.

## బయనపల్లెలో ఏడబ్ల్యూడీ పద్ధతి పై అవగాహన




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని బయనపల్లె యూనిట్‌లో మహిళా రైతులతో ఇన్‌పుట్స్ తయారీ పై ఏపీసీఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌చార్జి కె.వెంకటయ్య ఆధ్వర్యంలో ఏడబ్ల్యూడీ (ఆల్టర్నేట్ వెట్ అండ్ డ్రై) పద్ధతి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఏడబ్ల్యూడీ పద్ధతి పాటించడం ద్వారా నీటి వినియోగం తగ్గి విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు.అలాగే ద్రవ జీవామృతం తయారీపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించారు.ద్రవ జీవామృతం వాడటం వలన వరిలో మొక్కలు ఆరోగ్యంగా ఉండి ఒక్కో దుబ్బుకు అధిక పిలకలు వస్తాయని ప్రతి పిలకకు వెన్నులు వచ్చి అధిక దిగుబడులు వస్తాయని వివరించారు.అలాగే వరిలో కాలి బాటలు తీయడం ద్వారా నేలలో మొక్కకు గాలి,వెలుతురు ప్రసరణతో పంటలకు చీడ పీడల ఉధృతి లేకుండా మేలు జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐసిఆర్పీడీ సునీత,మహిళా రైతులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.


## రావులపల్లె చెరువులో కొంగల సందడి



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని ఖాజీపేట-పత్తూరు జాతీయ రహదారి పక్కన ఉన్న రావులపల్లె చెరువు, ఇటీవలి వర్షాలతో నీటితో నిండిపోవడంతో స్వదేశీ తెల్ల, నల్ల కొంగలతో కిలకిల లాడుతోంది. ఈ అందమైన దృశ్యం పర్యాటక ప్రాంతాన్ని తలపిస్తుంది.రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ చెరువులోని నీటి సమృద్ధితో పాటు చేపల ఆధిక్యం కారణంగా పక్షులు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకున్నాయని చెప్పారు. ఈ కొంగలు చెరువులోని చేపలను ఆహారంగా తీసుకుంటూనే, చుట్టుపక్కల పంట పొలాల మధ్య విహరిస్తూ, క్రిమి కీటకాలను తిని రైతుల మిత్రులుగా మారుతు న్నాయని వివరించారు.చెరువులోని చెట్లపై నివాసముండి ఆహార సమపార్జన కోసం ఎగురుతూ తిరిగే ఈ పక్షులతో ప్రాంతం అంతా ఆహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుందని ఆయన తెలిపారు. నల్ల పక్షుల శాస్త్రీయ నామం "కార్మొరాంట్స్", చెరువులోని కంప చెట్ల (నల్ల తుమ్మ) శాస్త్రీయ నామం "అకేషియా నీలోటీకా" అని ప్రొద్దుటూరు డివిజన్ అటవీ శాఖ అధికారి హిమాంజలి వివరించారని చెప్పారు.పోరుమామిళ్ల-బద్వేల్ మధ్యలోని పెదుళ్ళపల్లె ప్రాంతానికి విదేశీ పక్షులు వచ్చే సందర్భాలు ఉన్నప్పటికీ, రావులపల్లె చెరువులో మాత్రం స్వదేశీ పక్షులే దర్శనమిస్తాయని రమేష్ తెలి పారు .ప్రాంతాన్ని సహజ సౌందర్యం, పక్షుల వసతి కేంద్రంగా పరిగ ణించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## విధి నిర్వహణలో తన ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు జోహార్లు

### కాంగ్రెస్, పి సి సి డెలిగేట్, వేలూరు శ్రీనివాసులు రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో తన ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ అమరవీరులకు జోహార్లు అని కాంగ్రెస్, పిసిసి డెలిగేట్, వేలూరు. శ్రీనివాస్ రెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు,వారన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎక్కడ ఎలాంటి ఘటన జరిగినా తక్షణమే గుర్తుకొచ్చేది. పోలీసులు, విధి నిర్వహణలో ఎంతోమంది. ప్రాణాలను కాపాడడంతోపాటు ఎలాంటి ఘటనాలు జరిగిన ముందుగా ఆయా ప్రాంతాలకు చేరుకునేది పోలీసులే..అయితే విధి నిర్వహణలో పోలీసులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు గంటల తరబడి శ్రమిస్తూ.ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్నారని.కొందరు విధి నిర్వహణలో ప్రజల కోసం తన ప్రాణాలనుకూడా త్యాగం చేశారని ఐపీఎస్ అధికారుల నుంచి కిందిస్థాయి హోంగార్డ్, ల వరకు విధుల్లో ఉన్న సమయంలో కొందరు ప్రాణాలు కూడా.. కోల్పోయారని తనకు అత్యవసరం ఉన్నా కూడా ప్రజల కోసం 24, గంటలు విధులు నిర్వహిస్తున్నారని దేశవ్యాప్తంగా విధులు నిర్వహిస్తూ తమ ప్రాణాలు కోల్పోయిన వారి కోసం పోలీస్ అమర వీరుల సం స్మరణ దినోత్సవాన్ని ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీన ఘనంగా నిర్వహిస్తారని విధి నిర్వహణలోప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు ఇలాగ చెప్పుకుంటూ పోతే వారు ప్రజలకు చేసిన సేవలు మరెన్నో ఉన్నాయని వారు తెలిపారు.. .

## ఎమ్మెల్సీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయ సంఘ నేతలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన కలిసి వారికి వారి కుటుంబానికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల రామాంజనేయ ప్రసాద్, రాష్ట్ర సేవా ప్రముఖ్ ఎరుకల రెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, చక్రాయపేట మండల కోశాధికారి మల్లేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తో మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ మరియు ముఖ్యమంత్రి వారితో కలిసి మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.తదనంతరం డిఎ మంజూరు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆరియర్స్ ను రిటైర్మెంట్ తర్వాత ఇవ్వడం అనేది ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగిస్తున్నదని గతంలో లాగా ప్రావిడెంట్ ఫండ్ జమ చేసేలా చూడవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే మెమో 57ను అమలు చేయాలని, సిపిఎస్ ఎంప్లాయిస్ కి గతంలో చెల్లించవలసిన డిఏ బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని, బదిలీ అయి రిలీవర్ రాక రిలీవ్ కాలేనటువంటి ఉపాధ్యాయులను ప్రతిని ఆమె మార్గాల ద్వారా వారిని రిలీవ్ చేసేటందుకు తగు చర్యలను చేపట్టవలసినదని, ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించవలసిందిగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని తెలియజేశారు.

# నీటి కుంటలో పడి ఎద్దులు మృతి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దండు పల్లె గ్రామం పోయే మార్గంలో మంగళవారం ప్రమాదవశాత్తు పాలకుంటలో పడి మూడు ఎద్దులు మృతి చెందాయి. వివరాలిలా... సిరాజుపల్లె గ్రామానికి చెందిన రైతు ఒంటిగారి గంగరాజు ఎద్దులకు నీరు తాగడానికి పాల కుంట దగ్గరికి వెళ్లారు. నీరు తాగే సమయంలో ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి ఊపిరి ఆడక ఎద్దులు మృతి చెందాయి. మూడు ఎద్దులు మృతి చెందడంతో సుమారు 1.50 లక్షల రూపాయలు నష్టపోవడంతో పాటు బతుకుదెరువు కోల్పోయామని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక పాత గండి రోడ్డులోని మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృధ్ధాశ్రమంలో దీపావళి వేడుకలను నిర్వహించినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు అన్నారు. పండుగ సందర్భంగా వృధ్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే వృధ్ధుల చేత కాకరొత్తులు, చిచ్చు బుడ్డిలు వెలిగించి వేడుకలను చేపట్టారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ దీపావళి కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదని, వీరి జీవితాల్లో వెలుగులు నింపేదే దీపావళి పండుగ అన్నారు. వీరి పట్ల వివక్ష చూపకుండా ఆదరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రేమ, అభిమానం, ఆప్యాయత, ఆదరణే మానవ లక్ష్యమని, ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, సభ్యులు డా.రంగయ్య, బాలాజీ, సుభాష్, సతీష్, చలపతి, గురుప్రసాద్, గంగయ్య పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులకు ఘన నివాళి

## -రైల్వే ఎస్సై భాస్కర్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు రైల్వే ఎస్సై భాస్కర్ రెడ్డి ఘన నివాళులర్పించారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరుల త్యాగమే మన భద్రతకు పునాదని వారి సేవాస్ఫూర్తి ప్రతి పోలీస్ సిబ్బంది కి శాశ్వత ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.అమరవీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. వీరులు మృతి చెందరు అని వారు చరిత్రగా, ప్రేరణగా, మన హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాల మెస్‌ను ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో కలిసి భోజనం నాణ్యతను స్వయంగా పరీక్షించిన భూమిరెడ్డి – ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ప్రతిష్టాత్మక జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బాలుర వసతి గృహం (బాయ్స్ హాస్టల్) మెస్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు 700 మంది విద్యార్థులు భోజనం చేసే ఈ మెస్‌లోని ఆహార నాణ్యత, వసతుల నిర్వహణపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.ఆహార నాణ్యతపై విద్యార్థుల ఫిర్యాదులు స్వయంగా భోజనం చేసిన ఎమ్మెల్సీ తనిఖీలో భాగంగా, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ముందుగా విద్యార్థులతో నేరుగా మాట్లాడారు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నాయా, ఆహార పదార్థాల నాణ్యత ఏ విధంగా ఉందనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, కొంతమంది విద్యార్థులు ఆహార నాణ్యత విషయంలో మెస్ నిర్వహణపై ఫిర్యాదులు చేశారు. విద్యార్థులు లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను గుర్తించిన ఎమ్మెల్సీ , వారి భోజనాల నాణ్యతను స్వయంగా పరీక్షించేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.భోజనం చేసిన అనంతరం, ఆహార నాణ్యతలో లోపాలను గుర్తించిన ఆయన, మెస్ ఇన్చార్జి, ప్రిన్సిపల్‌తో మాట్లాడి వెంటనే మెరుగుదల చర్యలు చేపట్టాలని తగు సూచనలు చేశారు."విద్యార్థులు మన భవిష్యత్తు. వారు నాణ్యమైన ఆహారం తీసుకోవడం వారి ఆరోగ్యం, చదువుపై ప్రభావం చూపుతుంది. వారి భోజనాల విషయంలో ఎలాంటి అలసత్వం, నాణ్యత లోపం ఉన్నా సహించేది లేదు. మెనూను కచ్చితంగా పాటించాలి, నాణ్యమైన ముడిసరుకుతో పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలి. ఈ విషయంలో ఎవరి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోము," అని రామగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.వంటగది, పరిసరాల పరిశుభ్రత తనిఖీ అనంతరం, మెస్



ఇన్చార్జి, కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసి ఆయన వంటగది (కిచెన్), ఆహార నిల్వ కేంద్రాలను పరిశీలించారు. వంట పాత్రలు, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అంతేకాక, విద్యార్థులు నివసించే హాస్టల్ గదులు, పరిసరాలు, టాయిలెట్లు, డ్రింకింగ్ వాటర్ (శుద్ధి చేసిన నీరు) సదుపాయాలను కూడా పరిశీలించి, ఎప్పటికప్పుడు పూర్తిస్థాయి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ కె. శేష మహేశ్వరమ్మ, మెస్ మేనేజర్ జి. మురళి, మరియు అన్ని విభాగాల హెచ్.ఓ.డి.లు హెచ్ ఓ డి ఎస్ తదితరులు పాల్గొన్నారు.


# రితీష్ రెడ్డి తోనే బద్వేల్ టీడీపీకి పూర్వవైభవం :కె ఎస్ రంగారెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభ వాన్ని తీసుకొచ్చే శక్తి సామర్థ్యాలు రితీష్ రెడ్డికే ఉన్నాయని టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామిరంగారెడ్డి మీడి యాతో అన్నారు. టీడీపీ పార్టీ ప్రారంభం నుంచి పార్టీకోసం అహర్నిశలు కృషి చేస్తున్న దివంగత మంత్రి బిజివేములవీరారెడ్డి కుటుంబానికి బద్వేల్ ప్రజల మద్దతు ఎప్పటికి ఉంటుం దన్నారు. పార్టీ కష్ట కాలంలో వున్న సమయంలో పార్టీని నమ్ముకున్న కార్యాకర్త లకు అండగా వుండి బద్వేల్ నియోజకవర్గంలో పార్టీని నడిపిం చించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ టీడీపీ శ్రేణులు మరిచి పోలేరన్నారు. ప్రజలు అడిగిందే తడువుగా అభివృద్ధి పనులు చేయిస్తున్న వీరారెడ్డి వారసులు రితీష్ రెడ్డి తోనే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు వున్నారన్నవిషయాన్ని అయన గుర్తుచేశారు.టీడీపీ శాశ్వత మెంబర్ గా స్వామిరంగారెడ్డి సంపూర్ణ మద్దతు రితీష్ రెడ్డి కి ఇస్తున్నట్లు ప్రకటించారు.

# రైతులకు సబ్సిడీపై శనగలు అందించాలి

## – వైకాపా రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సబ్సిడీపై శనగలు అందజేసి రైతులను ఆదుకో వాలని వైకాపా రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురవడంతో రబీ కింద శనగ పంట వేసేందుకు రైతులు ఆసక్తిగా ఉన్నారన్నారు. ప్రభుత్వం సబ్సిడీ శనగల ధరలు ప్రకటించి రెండు వారాలు గడుస్తున్నా వీటిని ఎప్పుడు పంపిణీ చేస్తారో చెప్పలే దన్నారు. దీంతో శనగలు పంపిణీ చేస్తారో లేదో అనే అపోహ రైతుల్లో వ్యక్తం అవుతోందన్నారు. అలాగే కొంతమంది రైతులు దళారులను ఆశ్రయించి అధిక మొత్తం చెల్లించి శనగలు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. గత వైకాపా ప్రభుత్వంలో ఏ రైతు కూడా సబ్సిడీ శనగల కోసం ఇబ్బంది పడలేదన్నారు. మొత్తం చెల్లించిన రెండు రోజులకే శనగలను రైతులకు అందజేసేదని తెలిపారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని, కూటమి ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే రెండు రోజుల్లోనే సబ్సిడీ శనగలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# నేటి నుండి కార్తీక మాసం ప్రారంభం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** నేటి నుండి కార్తీక మాసం ప్రారంభం. ఈ నెల హిందువులకు అత్యంత పవిత్రమైనది, ఈ మాసంలో దీపారాధన, నదీ స్నానాలు, శివ, కేశవుల పూజ వంటివి చేస్తారు. ముఖ్యంగా ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు ఎన్నో రెట్లు అధిక శుభ ఫలితాలనిస్తాయని భక్తులు నమ్ముతారు. ప్రాముఖ్యత: కార్తీక మాసం శివుడికి, విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు.ఆచారాలు:సూర్యోదయానికి ముందే నదీస్నానాలు చేయడం.దీపారాధన చేయడం.శివుడికి, విష్ణువుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయడం.కార్తీక పురాణం పారాయణం చేయడం. ఉపవాసాలు ఉండటం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఆశ్వీయుజ కృష్ణపక్ష అమావాస్య రోజు దీపావళి జరుపుకుంటారు. ఆ తరువాతి రోజు పాడ్యమి నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుంది. తదుపరి వచ్చే అమావాస్య వరకు ఉండే నెల రోజులను కార్తీక మాసం అని పిలుస్తారు. అంటే నేటినుంచి కార్తీక మాసం ప్రారంభం ఏడాదిలో తొమ్మిదో నెలలో వచ్చే కార్తీక మాసం ఆధ్యాత్మిక సాధకులకు మోక్ష మార్గం అని పండితులు చెబుతుంటారు. శరదృతువులో వచ్చే కార్తీక మాసంలో పౌర్ణమి రోజు చంద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరిస్తాడు.. కాబట్టి ఈ మాసానికి కార్తిక మాసమని పేరు వచ్చింది. సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసంలో హరిహరులను ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ మాసానికే దామోదర మాసం అని పేరు. ఈ మాసం అంతా 'కార్తీక దామోదర' అనే నామంతో స్మరణ చేస్తారు. కార్తీక



మాసమంతా నదీ స్నానాలు చేసి దేవాలయాలను దర్శించుకుంటారు. ఇంట్లో సాయంత్రం సమయంలో దీపాలు వెలిగిస్తారు. అలాగే దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగిస్తారు. ఉసిరి దీపం, ఆవు నెయ్యితో దీపం పెడిస్తే శ్రేష్టం అని భావిస్తారు. అలాగే ఉసిరి చెట్టుకింద దీపాలు వెలిగిస్తారు. శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఈ మాసంలో కార్తీక వనభోజనాలు చేస్తారు. మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించారు.

# పారిశుధ్యం పడక, దోమల విజృంభణ

**– ఆసుపత్రుల్లో జ్వర బాధితుల బారులు – కడప నగర పాలక సంస్థ అధికారుల మొద్దు నిద్ర**

**– నగరంలో అధికారి ఆకస్మిక తనిఖీలు కరువు**

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం అద్వానంగా మారడంతో దోమల బెడద తీవ్రమైంది. అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో సమస్య జటలమైంది. ప్రైవేట్, ప్రభుత్వ, ఆసుపత్రులకు జనాలు జలుబు, జ్వరం, దగ్గు, తలనొప్పి,వంటి లక్షణాలతో క్యూలు కడుతున్నారు. కడప నగరంలో అనేక ప్రాంతాలలో పారిశుద్ధ్యం లోపించడంతో దోమల బెడద అధికంగా ఉంది. ఆయా ప్రాంతాల్లోని పరిశుద్ధం అధ్వానంగా ఉండటమే ఇందుకు కారణం. డివిజన్లో సక్రమంగా పాకింగ్ లేకపోవడంతో దోమలు సైరవిహారం చేస్తున్నాయి. మురికి కాలవల్లో దోమల సంతానోత్పత్తిని నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేయకపోవడంతో దోమలు విజృంభన తీవ్రమైంది. వీధుల్లో రోడ్లమీదనే చెత్తాచెదారం పేరుకుపోయి దర్శనమిస్తున్న సంబంధిత అధికారి గాని కిందిస్థాయి సిబ్బంది కానీ ఇటువైపు తొంగి చూడడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు మొద్దు నిద్రలో కాలం గడుపుతున్నారు అన్న విమర్శలు లేకపోలేదు. నగరంలో రోజురోజుకు పారిశుద్ధ్య నిర్వహణ దిగజారుతుంది అన్న వాదనలు తలెత్తుతున్నాయి. పరిసరాలను శుభ్రం చేసుకోవాలని తరచూ నగరపాలక అధికారులే సూచిస్తున్నారు. మరోవైపు మాత్రం వీధుల్లో వ్యర్థాలు పేరకపోవడంతో నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వానలకు వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వెలువడుతుందని, మురికి కాలువల నుంచి మురుగు పొంగిపొర్లుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారి ఆకస్మిక తనిఖీలు లోపించడంతో కిందిస్థాయి సిబ్బంది పనితీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్న విమర్శలు ఉన్నాయి.



ఇప్పటికైనా సంబంధిత అధికారి పారిశుద్ధ సిబ్బందిపై పట్టు సాధించకపోతే రాబోయే కాలంలో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే బస్సుయాత్రను విజయవంతం చేయండి

**ఏ ఐ ఎస్ ఎఫ్ కమలాపురం ఏరియా కార్యదర్శి కోగటం షేక్ సాదిక్**



**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఈ నెల 22 నుండి నవంబర్ 12 వరకు జరగనున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐ ఎస్ ఎఫ్ కమలాపురం నియోజకవర్గ కార్యదర్శి కోగటం షేక్ సాదిక్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ విద్య ఎడారి ద్రాక్షలా మారిందని అన్నారు. జిల్లాలోని ప్రధాన మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాలలో, విద్యార్థులు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటీఐ లేదా ప్రైవేట్ కళాశాలలలో చదువుతున్నారు మరియు వేల రూపాయలు చెల్లిస్తున్నారు. అనేక పోరాటాల తర్వాత సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిసి , ఎస్సీ , ఎస్ టి హాస్టళ్లు, పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరంగా ఉండటం మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత పెరుగు తుండటం వాస్తవం. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజురీయి ంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అందుకే ఈ బస్సు యాత్ర చేస్తున్నామని విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో కమలాపురం ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శులు షేక్ రబ్బానీ, చెన్నకేశవ, హాసన్ తదితరులు పాల్గొన్నారు

## 50% సబ్సిడీతో నాణ్యమైన విత్తనపు శనగలను రైతులకు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ కి 50% సబ్సిడీతో శనగలను వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ కడప జిల్లా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో ఈ రబీ సీజన్లో 2 లక్షల ఎకరాలలో శనగ పంట వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని, రైతులకు ఇప్పటివరకు రాయితీతో కూడిన శనగలను ఇవ్వకపోవడం డబుల్ ఇంజన్ సర్కార్గా చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి వ్యవసాయం పైన ఏ విధమైన శ్రద్ధ ఉన్నదో అర్థమవుతా ఉన్నదని, రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం రబీ సీజన్లో రైతులకు కావలసిన శనగలు, మినుములు, నువ్వులు , ఇతర అన్ని రకాల విత్తనములను 50 శాతం సబ్సిడీతో అందించాలని, జిల్లాకు కేటాయించిన 37,641 విత్తనపు శనగలు రైతులకు ఏమాత్రం సరిపోవని, రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గర నాసిరకం విత్తనాలను కొని నష్టపోకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభు త్వం పైన, జిల్లా అధికార యంత్రాంగం పైన, వ్యవసాయ అధికారుల పైన ఎంతైనా ఉందని, జిల్లాకు కేటాయించిన విత్తనపు శనగలు ఏమాత్రం సరి పోవని ప్రస్తుత కేటాయింపుకు సమానంగా అదనపు కేటాయింపు శన గలు జిల్లాకు వస్తే తప్ప రైతులకు సరిపోవని,రైతులకు అవసరమైనంత మేరకు 50 శాతం సబ్సిడీతో శనగలను, ఇతర విత్తనాలను, ఎరువులను అందిం చాలని రైతుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాలకు,ఆందోళనలకు సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు.

## శాంతియుత పాదయాత్ర విజయవంతం చేయండి..

**ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు ఇమామ్ భాష.**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు నిర్వహించే శాంతియుత పాదయాత్రను విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోని రాజకీయ పార్టీలు ముస్లింల ను తమ ఓటు బ్యాంకు గా మాత్రం వినియోగి ంచుకుంటున్నారు తప్ప వారికి రాజకీయాల్లో ఎటువంటి రిజర్వేషన్ లు కల్పించడం లేదని అందుకు నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీ బుధవారం లై లాపురం వద్ద నుండి మొదలై జేఎన్టీయూ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కి వినతి పత్రం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక నాయకులు మరియు జిల్లాలోని ముస్లిం నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు.

## పుష్పగిరి రహదారికి ఇరువైపులా పెరిగిన కంపచెట్లు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పరపల్లి నుండి పుష్పగిరికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా కంపచెట్లు అధికంగా పెరిగి రహదారిని మూసివే స్తున్నాయి. ప్రజలకు సౌకర్య వంతమైన రాకపోకలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం లక్షల రూపాయల వ్యయంతో ఈ రహదారిని అభివృద్ధి చేసినా ప్రస్తుతం కంపచెట్లు రోడ్డుపైకి విస్తరించి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.గ్రామాల నుండి కడప పట్టణానికి ఈ మార్గం గుండా ప్రతిరోజూ అనేక వాహనాలు ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపో తున్నారు. అంతేకాకుండా పెద్ద వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు కంపచెట్లు గీసుకుపోయి గాయపడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నేటి నుంచి కార్తీకమాసం ప్రారంభమవడంతో పుష్పగిరికి, శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయాలకు భక్తుల రాకపోకలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రహదారి మరింత రద్దీగా మారే పరిస్థితి ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు రహదారి ఇరువైపులా పెరిగిన కంపచెట్లను వెంటనే తొలగించి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలంటూ సంబంధిత అధికారులను వారు కోరుతున్నారు.

## క్షుద్ర పూజల కలకలం.... ఉలిక్కిపడ్డ న్యూ కాలనీ ప్రజలు

**–బొమ్మను చేసి నిమ్మకాయలు, పసుపు, కుంకుమతో పూజలు**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆధునిక యుగంలో క్షుద్ర పూజలు ఇప్పటికీ ప్రజలను వనికిస్తూనే ఉన్నాయి. స్థానిక మున్సిపల్ పరిధిలోని ముద్దనూరు రోడ్డులోని 17వ వార్డు న్యూ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు చేసిన క్షుద్ర పూజలు కలకలం రేపాయి. న్యూ కాలనీకి చెందిన కుమార్ ఇంటి ముందు భాగాన క్షుద్ర పూజలు జరగడంతో ఒక్కసారిగా వారి కుటుంబంతో పాటు కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతు గత ఆరు నెలల క్రిందట కూడా అదే కాలనీలో ఓ ఇంటి వద్ద టెంకాయతో క్షుద్ర పూజలు చేశారు. ఆ ఇంటిలోనే ఒక బాలుడికి కాళ్లు చేతులు పడిపోయాయని వారు వాపోయారు. మరలా సోమవారం అమావాస్య కావడంతో కొందరు వ్యక్తులు ఇలాంటి క్షుద్ర పూజలు చేయడం అన్నారు. ఈ క్షుద్ర పూజలు ఎవరికోసం చేస్తున్నారో ఎందుకోసం చేస్తున్నారో అనే విషయాలు తెలియక ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. మంగళవారము తెల్లవారుజామున లేచి ఇంటి బయటకు వస్తుండగా గేటు వద్దనే ఒక బొమ్మను తయారుచేసి పసుపు కుంకుమను చల్లి నిమ్మకాయలతో క్షుద్ర పూజలు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ తెలియజేశారు.

## 25తేదీ వరకు పంట నమోదుకు అవకాశం

**– రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**– వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసిన పంట నమోదు చేసుకునేందుకు గడువును ఈనెల 25 తేది వరకు అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో అమర్నాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో సాగుచేసిన వరి, జొన్న, ఉల్లి,పసుపు, తదితర పంటలు సాగు చేసిన రైతులు తమ పంట నమోదు చేసుకో వడానికి ప్రభుత్వం ఈనెల చివరి25తేది వరకు పొడిగించిందని కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు.

# విద్వాంసులకే విద్వాంసుడు విద్వాన్ విశ్వం

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**కడప టౌన్, మేజర్ న్యూస్:** పెన్నేటి పాట కావ్యం ద్వారా రాయలసీమ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని ఏర్పరచుకున్న విద్వాన్ విశ్వం విద్వాంసుల కే విద్వాంసుడని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి కొనియాడారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో విద్వాన్ విశ్వం 111వ జయంతి సంధర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ విద్వాన్ విశ్వంగా ప్రసిద్ధులైన మీసరగండ విశ్వరూపాచారి ఆదర్శ రచయితగా, ఆధునిక కవిగా,పండితునిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా,గొప్ప మానవతావాదిగా రాయలసీమ చరిత్రలో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. కొందరి కవుల కావ్యాల్లో నడకను,మరికొందరి కవుల్లో ప్రాసను చూడవచ్చు గాని విశ్వం గారి పెన్నేటి పాటలో ఆవేదనను అర్థం చేసుకోవచ్చునన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ విద్వాన్ విశ్వం రాసిన విరి కన్నె(కావ్యం), ఆత్మ సాక్షి (కవిత్వం) ,ప్రేమించెను (నవల) తో పాటు ఒకనాడు, నా హృదయం మొదలైన కావ్యాలను, వచన రచనలను, కాదంబరి, మేఘసందేశం, కిరాతార్జు నీయం వంటి ఎన్నో సంస్కృత గ్రంథాలను అనువాదం చేశారన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ విశ్వం గారు రాయలసీమ ఔన్నత్యాన్ని కీర్తిస్తూనే పెన్నా తీరం ఇసుక ఎడారి అయిందని, పీనుగలకి, నక్కలకి, గుడ్ల గూబలకి నివాసమైందని ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.జే.రామకృష్ణ ప్రసంగిస్తూ రాయలసీమ వాసి అయిన విశ్వం



రాసిన పెన్నేటి పాట కావ్యాన్ని తెలంగాణ రచయితల సంఘం వారు ప్రచురించడం విశేషమన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వి నాగముని రెడ్డి తన మాటల్లో విశ్వం ఆంధ్రజ్యోతి, ప్రజాశక్తి,ఆంధ్రప్రభ,ఆంధ్ర పత్రిక వంటి అనేక పత్రికలకు సంపాదకుడిగా పని చేశారన్నారు. ఉపాధ్యక్షులు చెంచిరెడ్డి, మాట్లాడుతూ విశ్వం స్వాతంత్రోద్యమ సమయంలో రాజాజీ, బెజవాడ గోపా లరెడ్డి, ఎం.సుబ్బరాయుడులు మాట్లాడుతూ తరిమెల నాగిరెడ్డి,నీలం సంజీవరెడ్డి వంటి ప్రముఖులతో జైలు శిక్ష అనుభవించారన్నారు. కార్యక్ర మంలో ఏ సుబ్బరాయుడు, కోశాధికారి ఎన్ నగేష్,సత్యరాజు, నాగరత్నాచారి, సుభాన్ పాల్గొన్నారు.

# 6వ రోజు ప్లాస్టిక్, జిఎస్టి పైన అవగాహన




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా 6వ రోజు మండలంలోని తాళమాపురం గ్రామంలో మంగళవారం ప్లాస్టిక్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇన్చార్జి సెక్రెటరీ విజయ రాజు భాగస్వామ్యంతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వీధి వీధి తిరుగుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి సచివాలయ డంపింగ్ అందించారు అలాగే మధ్యాహ్న కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంశానికి సంబంధించి కళాశాల జిఎస్టి అధ్యాపకులు హుస్సేన్ స్థానిక పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం జిఎస్టి కి సంబంధించి అనేక విషయాలను ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు వాలంటీర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేత్ర బృందం పాల్గొని విజయవంతం చేశారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి



కడప, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన దాడిని నిరసిస్తూ, మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఈ రోజు బహిరంగ ధర్నా నిర్వహించారు.ధర్నాలో ప్రసంగించిన నేతలు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం చాలా దురదృష్టకరమని, ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మరియు న్యాయవ్యవస్థపై జరిగిన తీవ్ర దాడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు, జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బారావు పాల్గొన్నారు. వారితో పాటు కడప నగర అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్, నగర కార్యదర్శి సమగాల్ల రాజు, పి. ఓబులపతి, సి. చిన్న సుబ్బయ్య, కె. నాగేంద్ర, పి. భరత్, వెంకటేష్, జెఎసి చైర్మన్ ఆర్.ఎన్. రాజా, రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మలెల్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తిని పరామర్శించిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని కుంభగిరి గ్రామ సర్పంచ్ గంగమ్మ కుమారుడు లక్ష్మీనరసయ్య 48సం. సోమవారం రాత్రి బద్వే ల్ నుండి గ్రామానికి తిరిగి వస్తుండగా కొంగలవీడు బ్రిడ్జి దగ్గర బైక్ అదుపు తప్పి బోల్తాపడి తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ప్రమా దం జరిగిన ప్రదేశానికి వెళ్లి లక్ష్మీ నరసయ్యను బద్వేల్ లోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ను ఆయన కోరారు

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### అలాంటి పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యత

### దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్



పులివెందుల, మేజర్‌న్యూస్ : విధుల్లో ఎందరో పోలీసులు ప్రాణాలు అర్పించారని, పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేను అని, అలాం టి పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యత అని, దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ద్వారా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటామన్నారు. పోలీస్ సిబ్బంది మన సమాజ భద్రతకు, రక్షణ కవచం లాంటివారు అన్నారు.పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం అన్నారు. వారి సేవలు, నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి అన్నారు. ఇలాంటి అమరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలి అని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అమరవీరులకు ఆయన జోహార్లు తెలిపారు.

# రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్య పరిష్కారం

### మున్సిపల్ కో- ఆప్షన్ చంద్రమౌళి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం బి సి కాలనీ కి వెళ్ళే దారిలో పొంగి పొర్లుతున్న డ్రైనేజ్ నీళ్లను కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి మున్సిపల్ సిబ్బందిని పిలిపించి సత్వరమే శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ బీసీ కాలనీలో చిన్నపాటి వర్షం కురిసిన అటు వర్షపు నీరు ,డ్రైనేజ్ నీరు రోడ్లపై వస్తుండడంతో వాహనదారులు పాదచారులకు దుర్వాసన వెదజల్లుతూ అనారోగ్య పాలయ్యే అవకాశాలనుందున వెంటనే పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి మున్సిపల్ అధికారుల దృష్టికి తెలుపగా సత్వరమే రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ నీటిని మున్సిపాలిటీ వాహనాలతో మురిగినీరును తొలగించి ప్రజలకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార మార్గం చూపించారు. అనంతరం చంద్రమౌళి మున్సిపల్ ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డికి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీఓ నెంబర్ 143ను రద్దు చేయాలి

### ఏపిటిఎన్ఎంహెచ్ఈయు రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో రీజినల్ డైరెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు వివిధ సమస్యలపై మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 143 వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులను మానసిక, శారీరక ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపా రు. దాదాపు మూడు వేల పర్యవేక్షక ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఉంద న్నారు. జీతం ఒక్కచోట పని ఒకచోట చేస్తూ ఉద్యోగులు ఒత్తిడికి గురవుతు న్నారని చెప్పారు.ఏఎన్ఎం లకు జీఎన్ఎంలుగా శిక్షణ ఇచ్చి రెండు సంవత్స రంల అయినప్పటికీ వారికి ఎటువంటి పదోన్నతులు కల్పించడం లేదన్నారు. రిడిప్లయ్మెంట్ పేరుతో ఏఎన్ఎంలను దూరప్రాంతాలకు వేసి విధులు ఒకచోట జీతాలు ఒకచోట ఇస్తూ వారికి అనారోగ్య సమస్యలకుకారణం అవుతున్నారన్నారు.రీజనల్ డైరెక్టర్ కార్యాలయంలో కార్యాలయం పదోన్నతుల కోసం అన్ని క్యాడర్లకు సంబంధించిన సీనియారిటీ లిస్టును త్వరితగతిన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రీజనల్ డైరెక్టర్ కార్యాలయంలో జరుగుతున్నటువంటి అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు పెండ్లికట్ల మల్లయ్య, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు అసోసియేషన్ కార్యదర్శి ఖాదర్ బాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, భాస్కర్ యాదవ్, అనంతపురం కర్నూలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు మక్బూల్ బాషా, జిల్లా మహిళా విభాగపు నాయకురాలు అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు. ధర్నా తదనంతరం రీజినల్ డైరెక్టర్ కి మెమొరండం సమర్పించారు

# నేడు గోవర్ధనగిరి పూజ, శ్రీకృష్ణుని గోవర్ధన లీలా వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ సమీపంలోని ఇస్కాన్ కేంద్రంలో బుధవారం గోవర్ధనగిరి పూజ, శ్రీకృష్ణుని గోవర్ధన లీలా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి నిరంజన్ గోవిందదాస్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవర్ధన గిరి పూజలో భాగంగా నేడు వేకువజామున మంళహారతి మంత్ర జపం, గురు పూజ, గోవర్ధన లీలా శ్రవణం, హరినామ సంకీర్తన, శ్రీకృష్ణబలరాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, హారతి, గోవర్ధన గిరి ప్రదక్షణ, మధ్యాహ్నం 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని వివరించారు. శ్రీకృష్ణుడు గోవ ర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలుపై ఎత్తిన విధంగా ప్రత్యేక సెట్టింగ్ చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశం లో ఇస్కాన్ ప్రతినిధి వసుమన వెంకటేష్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

### సీఐ విశ్వనాథ్ రెడ్డి



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని సిఐ విశ్వనాథరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశ రక్షణకు సమాజంలో శాంతిభద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన ప్రతి పోలీసును స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగ మురళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి..!

### ఉప జిల్లావైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్



**బద్వేల్, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ ల్యాబ్‌లకురిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ తెలిపారు. స్థానిక ఎన్జీఏ హోం బద్వేల్ నందు బద్వేలులో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని వార్త పత్రికలలో ప్రచురించిక ముందుకుగానే, కడప జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ సమావేశపరిచి అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులను మరియు డయాగ్నోసిస్ సెంటర్స్‌ను ల్యాబ్స్‌ను తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ డాక్టర్ బి.మల్లేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య పేర్కొన్నారు. అటు రిజిస్ట్రేషన్ చేయని యెడల అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పిటల్, ల్యాబ్‌లు నిర్వహించినట్లయితే తగిన సమయంలో తగిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. ప్రతి ప్రైవేటు హాస్పిటల్, ల్యాబ్ నందు ఫీజు వివరములు పట్టికను తప్పకుండా డిస్ప్లే చేయవలెనని అదేవిధంగా ఆస్పత్రుల పరిసరాల పరిశుభ్రతను బయోమెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ సర్టిఫికెట్ కలిగి ఫైర్ ఎన్ఓసిను అందరూ తప్పకుండా పాటించి హాస్పిటల్ హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా అదేవిధంగా హాస్పిటలకు ప్రతి ప్రజలకు మంచి వైద్యం అందించి, సంక్రమణ అసంక్రమణ వ్యాధులు, అనవసరంగా సి సెక్షన్ డెలివరీస్ కూడా అరికట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అన్ని ప్రైవేటు గవర్నమెంట్ స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ జరగకుండా చూసుకుని ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అందరూ ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు డాక్టర్ శరత్చంద్ర పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు శివ గంగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం మలినేని పట్నం కాలనీకి చెందిన వరికుంట కిట్టయ్య ఇటీవల ఒంటిమిట్ట దగ్గర జరిగిన బైక్ ప్రమాదంలో కాలు తీవ్రంగా గాయపడ్డాడు తిరుపతిలోని ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని ఇంటిదగ్గర ఉన్న అతన్ని అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు అనంతరం 5వేలు రూపాయలను అతనికి ఆర్థిక సాయం అందించారు అనంతరం ఇటీవల అక్కిరెడ్డి గారి పల్లె కాలనీకి చెందిన ఇరువూరు వెంకటసుబ్బమ్మ మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న గంగయ్య,గంపల మునెయ్య, పరశురాముడు, డీలర్ ఎల్లయ్య, మల్లెం కొండయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రబీసీజన్లో 'దడ' పుట్టిస్తున్న వర్షాలు

### బీళ్ళుగా మారుతున్న పొలాలు

### పెరుగుతున్నగడ్డి మొక్కలతో తిప్పలు

### అల్పపీడన ద్రోణితో కురుస్తున్న వర్షం

### శనగ పంట సాగుకు ఆలస్యం



రాజుపాళెం,మేజర్‌న్యూస్: విస్తారంగా రబీలో పంటలు సాగు చేయాలనుకున్న రైతాంగానికి వర్షాలు దడపుట్టిస్తున్నాయి ఇప్పటికే బీడు పొలాల్లో గడ్డి మొక్కలు విపరీతంగా మొలకెత్తడంతో రైతులు తిప్పలు పడాల్సి వస్తోంది ఇప్పటికే చాలామంది రైతులు అత్యవసర గడ్డి మందులను పిచికారి చేశారు రైతులుపొలాల్లోగడ్డిమొలకలుతొలగించేందుకు సేద్యపు పనులు చేసిన అరేబియా బంగాళాఖాతంలో ఏర్పడిన రెండు అల్పపీడన ద్రోణి ప్రభావంతో మంగళవారం కురుస్తున్న వర్షానికి రైతులు ఆందోళన చెందుతున్నారు ఉదయం నుండి రాత్రి వరకు ఓ మోస్తారు వర్షం మండలంలో నమోదయింది ఈ వర్షాలు ఇంకా రెండు రోజుల్లో ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలుపుతోంది ఈ నెలాఖరు వరకు అల్పపీడనాలు ఎక్కువగా ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి జిల్లాలో పెద్దముడియం తర్వాత రాజుపాళెం మండలంలో విస్తారంగా శనగ పంట సాగు చేస్తారు పొట్టిపాడు చిన్న శెట్టి పల్లె పర్లపాడు కుమ్మర పల్లె గోపాయపల్లె అర్కటవేముల తదితర గ్రామాల్లో విస్తారంగా శనగ పంట సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు గత ఎడాది రబీలో22,302 వేల ఎకరాల్లో శనగ పంట సాగు అయింది ఇప్పటికే బీడు భూముల్లో రసాయనిక ఎరువులు విత్తుకున్నారు విత్తినఎరువుల వల్ల ఈ వర్షాల తాకిడికి గడ్డి మొక్కలు ఎక్కువగా పెరిగేందుకు అనుకూలంగా మారుతుందని రైతులు వాపోతున్నారు అక్టోబర్ నెలలోనే శనగ పంటను విస్తారంగా సాగు చేస్తారు అడపాదపగా కురుస్తున్న వర్షాల వల్ల ఇప్పటికే బీడు భూముల్లో తేమ శాతం ఎక్కువ అయ్యి శనగ పంట సాగు చేసేందుకు వీలు లేకుండా పోతోంది శనగ పంట సాగు మరింత ఆలస్యం కానుంది సాగైనా మినుము జొన్న పత్తి నువ్వుల పంట పొలాల్లో వర్షాల తాకిడికి విపరీతంగా గడ్డి మొక్కలు రావడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు వాటిని తొలగించేందుకు కూలీల ఖర్చులు పెరిగిపోతున్నాయి కొన్ని పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండి పంటలు దక్కే అవకాశాలు కనిపించడం లేదు దానికి తోడు మొక్కలపై విపరీతంగా పురుగు బెడద ఉండడంతో ఈ వర్షాలతో పురుగు మందులు చల్లెందుకు వీలు లేకుండా పోతుంది ఖరీదైన పురుగుమందులు చల్లిన వెంటనే అడప దడప వర్షాలతో చల్లిన పురుగు మందులు మొక్కలపై పురుగు ఉధృతిని తగ్గించేందుకు ప్రభావంచూపలేకపోతున్నాయి కురుస్తున్న వర్షానికి రైతులకు ఎటు పాలుపోవడం లేదు

## ప్రొద్దుటూరులో పేట్రేగి పోతున్న అసాంఘిక కార్యక్రమాలు

### వైసిపి రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని వైసిపి రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు రోజురోజుకీ ప్రొద్దుటూరు పట్టణంలో అడ్డగా మారాయని, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువయ్యాయని వివరించారు. కడప నుంచి గోవాకు క్యాసినో కి యువకులను లక్షల్లో డబ్బులు కట్టించుకొని జూదం క్రికెట్ బెట్టింగ్ అసాంఘిక కార్యక్రమాలు ప్రొద్దుటూరు నుంచి టిడిపి నాయకులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే టిడిపి కౌన్సిలర్లు అక్రమ బియ్యం నకిలీ మద్యం యదేచ్ఛగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 23న కడప నుంచి క్యాసినో ఆటకు ఇండిగో విమానంలో టిడిపి నాయకులు టికెట్లు బుక్ చేశారన్నారు. ఈ విధంగా అక్రమ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఆరోపించారు. ఈ విషయమై ఎస్పీని కలవనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు వరకుటి ఓబుల్ రెడ్డి,గుర్రం లావణ్య, మన్నె సత్యం, నూకా నాగేంద్ర, నాయకులు గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, కొండాపురం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

## వరకట్న నిషేధానికి నాంది పలకడం అభినందనీయం

### మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా



కడప టౌన్, మేజర్‌న్యూస్: నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల కుమారుడు రవితేజ,కీర్తన వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, అధికారులు హాజరు కాగా ఆధ్యాత్మిక బోధను అందించిన డాక్టర్ మదనమోహన్ రావు నూతన వధూవరులు ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవితం కొనసాగించాలని, ప్రేమానురాగాలు, గౌరవమే దాంపత్యానికి పునాది అని ఆధ్యాత్మిక సందేశం అందించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, 48 డివిజన్ ఇంచార్జ్ బంగారు నాగయ్య యాదవ్, ఎస్.ఈ.సి సభ్యులు మాసిమ బాబు, నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కే.రాకేష్ చంద్ర, యం.యం హాస్పిటల్ ప్రముఖ వైద్యులు యస్.యం అబిద్, ఖదిరున్నిసా బేగం, షేక్ ఆసియా లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ కృపా కాలనీలో దైవ సేవతో పాటు సమాజ సేవ చేస్తున్న పాస్టర్ మహేష్ పాస్టర్ కుమారుని రిసెప్షన్ వేడుకలకు రావడం ఆనందదాయకమని, వారు వరకట్నం లేకుండా వివాహం చేసుకోవడం సమాజానికి ఆదర్శంగా నిలిచారని వరుడు కుటుంబ సభ్యులను అభినందించారు. యేసు క్రీస్తు ఆశీస్సులు నూతన దంపతులకు మెండుగా ఉండాలని హాజరైన ప్రముఖ దైవ సేవకులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో బుడగజంగం రాష్ట్ర నాయకులు డి. శ్రీరాములు, ధూపం రాజు, స్థానిక నాయకులు కే.శివా క్రిష్ణ రెడ్డి, క్రిష్ణ, రాజా, పాస్టర్లు పి. శ్రీనివాసులు, బి.థామస్, ఆనంద్, రవి, లాజర్, క్రిస్టఫర్, మహిళ నాయకురాలు యస్.విమల తదితరులు పాల్గొన్నారు

## సిఐ సీతారాంరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల అర్బన్ సీఐ సీతారాంరెడ్డి జన్మ దిన పురస్కరించుకొని మంగళవారం వైకాపా నాయకులు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, బాల అశ్వర్థరెడ్డి, చలపతి ఎల్లా రెడ్డి, తదితరులు ఆయనను కలిసి దుష్ శాల్వాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సీతారాంరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్టు వారు ఆకాంక్షించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేసి పంపిణీ చేశారు.

## మృతదేహానికి నివాళులర్పించిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం రంగంపల్లి కాలనీకి చెందిన కాటదారి అచ్చుమ్మ 85 సం. అనారోగ్య రీత్యా మంగళవారం మరణించింది వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతురాలి నివాసం దగ్గరకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు అనంతరం మృతురాలి కుటుంబానికి 5వేలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న గంగయ్య, నరసింహులు, డీలర్ ఎల్లయ్య,పరశురాముడు, మల్లెం కొండయ్య, ఓబయ్య, గంపల మునెయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జి.ఈశ్వరయ్యను అభినందించిన సిపిఐ కడప జిల్లా సమితి



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జి.ఈశ్వరయ్యను మంగళవారం విజయవాడ దాసరిభవన్లో సిపిఐ జిల్లా నాయకత్వం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జి ఈశ్వరయ్య కడప జిల్లా తొండూరు మండలం భద్రం పల్లె గ్రామంలో బాలమ్మ ఓబన్న అనే దంపతులకు జన్మించారని ప్రాథమిక విద్య ప్రొద్దుటూరు అన్నమ్మ హాస్టల్లో అభ్యసించారని, ఇంటర్ కడప రామకృష్ణ కాలేజీ, డిగ్రీ కడప ఆర్ట్స్ కాలేజీ, పీజీ ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి, కడప బసవతారక లా కళాశాలలోలా పూర్తి చేశారన్నారు. ప్రాథమిక విద్య చదువుతుం డగానే విద్యార్థి ఉద్యమానికి ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాను, రాష్ట్ర అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాతీయ ఉపాధ్యక్షు నిగా విచారణ సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై సమస్యల పోరాటాలు నిర్వహించాలన్నారు. సిపిఐ కడప జిల్లా కార్యదర్శిగా మూడు పర్యా యాలు జిల్లా సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం కోసం పేదలకు ఇండ్లు ఇంటి స్థలం రేషన్ కార్డు పెన్షన్ మౌలిక సదుపాయాలు వంటి వాటిపై అవిశ్రాంతంగా పోరాటాలు నిర్వహించారన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం, కడప ఉక్కు పరిశ్రమ కోసం, కరోనా సమయంలో సేవా కార్యక్రమాలలో క్రియాశీల పాత్ర పోషించారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై సమస్యల పోరాటాలు నిర్వహిం చారన్నారు. సెప్టెంబర్ 21 నుండి 25 వరకు చండీగర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మ హాసభలలో జాతీయ సమితి సభ్యునిగా ఎన్నికైన ఈశ్వరయ్య అనివార్య కారణాలవల్ల ఒంగోలు లో జరిగిన సిపిఐ రాష్ట్ర మహా సభల్లో కార్యదర్శి ఎన్నిక వాయిదా వడ్డప్పటికీ మంగళవారం దాసరి భవన్‌లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, కే రామ కృష్ణ నేతృతంలో జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఈశ్వర య్యను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కడప జిల్లా సమితి హర్షం వ్యక్తం చేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి మహేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు వలరాజు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య ఎల్ నాగ సుబ్బారెడ్డి, వి. వీరశేఖర్,ఎన్.వెంకట శివ, పి.చంద్రశేఖర్, పి.బాలు, పి.మస్తాన్, పివి,రమణ నల్లిపోగు నాగేశం పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు యుటిఐ ఈక్విటీ ఫండ్

### మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ ఏవీఎస్ చంద్రారెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** చిన్నారుల ఉన్నత విద్యకు, వివాహాది శుభకార్యాల కొరకు యుటిఐ లో ఉన్న చిల్డ్రన్స్ ఈక్విటీ ఫండ్ మంచి పథకమని యుటిఐ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ ఏవీఎస్ చంద్రా రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని గుంత బజార్ లో ఉన్న యుటిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ప్రయాణంలో తమ పిల్లలు అనేక బహుమతులను గెలుచుకోవాలని, ఉన్నత చదువులను అభ్యసించాలని, ఉన్నత పదవులను అధిరోహించాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని అత్యుత్తమ స్థాయిలో ఉంచాలని, డాక్టర్,ఇంజనీర్,పైలెట్,సైంటిస్ట్, లాయర్,సిఏ,బిజినెస్ ఇలా అనేక రంగాల్లో నైపుణ్యాన్ని సాధించి దేశ ఆర్థిక పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆరాటపడతారని చెప్పారు. అలాంటివారు తమ పిల్లల కోసం యు.టి.ఐ ఈక్విటీ ఫండ్ పథకంలో మదుపు చేయాలని సూచించారు. ఇందులో పెట్టుబడులు పెట్టినవారు మంచి ఫలితాలను చూసి సంతృప్తి చెందారన్నారు.ఒకేసారి పెట్టుబడి పెట్టలేని వారికి ప్రతి నెల పెట్టుబడి పెట్టే అవకాశం ఉందన్నారు. చిన్న పిల్లలకే కాకుండా పెద్దవారికి కూడా మంచి పథకాలు ఉన్నాయని వివరించారు. ప్రతి మూడు నెలలకు పింఛన్ పొందుటకు వీలుగా ఒకేసారి పెట్టుబడి పెట్టే విధానం కూడా ఉందన్నారు.నిజాయితీ సంపదను అభివృద్ధి చేసి,తల ఎత్తుకొని జీవింప చేయడమే యుటిఐ లక్ష్యమన్నారు. ధనవంతులు కావడానికి సంవత్సరాల గురించి ఆలోచించవద్దని ఆలోచించే లోపలే వయసు అయిపోతుందన్నారు. పాన్, ఆధార్,ఫోటో,చెక్కుతో తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. తప్పనిసరిగా పథకాల ఆర్.ఓ.ఎం.,ఓడీ చదవాలని సూచించారు.ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులు పూర్తి వివరాలకు నగరంలోని తిరుమల హాస్పిటల్ సమీపంలో గుంత బజార్ లో ఉన్న యుటిఐ మ్యూచువల్ ఫండ్స్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

## గుజ్జల ఈశ్వరయ్య ఎంపిక పట్ల హర్షం

### పిజెసిఏ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.విజయభారతి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గుజ్జల ఈశ్వరయ్య సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్(పిజెసిఏ) జిల్లా ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి విజయభారతి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చిన్ననాటి నుంచే ఎర్రజెండా చేతపట్టుకొని విద్యార్థి, యువజన, రైతు ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. గతంలో విద్యార్థుల స్కాలర్షిప్‌లపై పోరాటాల చరిత్ర ఉందని, ఆ పదవి వరించడం సంతోషకరమన్నారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీల్లో హేమాహేమీలు నాయకులు ఉన్నారని, మొదటిసారి రాష్ట్ర కార్యదర్శి పదవి గుజ్జల ఈశ్వరయ్యకు దక్కడం జిల్లాకే గర్వకారణమన్నారు. పేద ప్రజలు, రైతుల పక్షాన మరిన్ని పోరాటాలు చేయాలని ఆకాంక్షించారు.

## ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకు అభినందనలు - నల్లిపోగు నాగేశం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఏపీ సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నికైన సం దర్భంగా మంగళవారం విజయ వాడలో ఏపీ విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు ప్రజల పక్షాన మరింత పోరాడాలని పేదవారి గొంతుకై నిలవాలని కోరారు

## ముఖ్యమంత్రి గారు మా సమస్యలు తీర్చండి

### బుడగ జంగం నాయకులు పస్తం అంజి



కడప టౌన్, మేజర్‌న్యూస్: బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి కడప జిల్లా నాయకులు పస్తం అంజి ఆధ్వర్యంలో కడప స్థానిక బేడా బుడగ జంగం జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి తరుపున పలు సమస్యలు వివరించారు. ఎన్నో సంత్సరాలనుండి బేడా బుడగ జంగం కులమువారికి ఎస్సి సర్టిపికెట్స్ లేవని ఈ విషయాన్ని తమరు 2018న ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఉండవలిలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహాసభ జరిగిందని తమరు సభలో మాట ఇస్తూ మాకోసం జేసీ శర్మ కమిషన్ వేయడం జరిగిదని కమిషన్ రాష్ట్ర మంతట తిరిగి మాకు ఎస్సి సర్టిపికెట్స్ ఇవ్వవచ్చునని మీ ప్రభుత్వానికి రిపోర్ట్ వారు ఇచ్చినారు. తమరు క్యాబినెట్‌లో మా కులమును ఎస్సిలుగా తీర్మానించి కేంద్రానికి పంపినారు. తమరి ప్రభుత్వం పోయి వైయస్సార్ ప్రభుత్వం వచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మా విషయాన్ని మేము తెలుపగ తిరిగి మకోసం జేసీశర్మ కమిషన్ వేయడం జేసీశర్మ కమిషన్ వారు ప్రభుత్వానికి వీరు వున్నారని నివేదిక ఇవ్వడం జరిగింది ప్రస్తుత ప్రభుత్వంలోఉన్న మీరు ఎస్ వర్గీకరణలో ఏ కేటగిరిలో చేరుస్తూ ముఖ్యమంత్రి క్యాబినెట్లో తీర్మానం కేంద్రానికి పంపారన్నారు. కానిసమస్య అలాగే పెండింగ్లో పెట్టినారు. మీరైన మాకు న్యాయం చేసే విధంగా ఉండాలని కుల ధ్రువీకరణ పత్రాలు లేనందున బేడా బుడగ జంగాల పిల్లల చాలా ఇబ్బంది పడుతున్నమని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మయ్య, పి.ఆంజనేయులు,సివెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.